అడల్ట్స్ ఓన్లీ కథ



# A ముద్దు-హద్దు

''అనిస్త్రమ్మ తల్లీ! నీ చంకనున్న బిడ్డని నాకియ్యి తల్లీ! నా కడుపు పండి బిడ్డ పుడితే నీకు ఉగ్గుకి గిన్నె, ఊయలకి చీర ముత్యము పగడము ఇస్తాను''

నీలిమ పూజారిణి చెప్పినట్టు వల్లె వేసి ఎదురుగా చంకన పసిబిడ్డతో వున్న అమ్మవారి విగ్రహానికి నమస్కరిస్తుంటే విరజ మనసులో ఒక చిలిపి ఆలోచన కలిగింది.

తక్షణం ఆ ఆలోచనని అమలులో పెడుతూ-

''నాక్కూడా పిల్లలు లేరండి. నేను కూడా అమ్మవారికి మొక్కుకుంటాను'' అంది పూజారిణితో.

''అమ్మవారు మహాత్యం చూపించాలంటే ముందు ఈ అమ్మగారు అయ్యగారిని కరుణించాలిగా?'' కన్ను గీటి నవ్వి అంది నీలిమ.

స్నేహితురాలి మాటలని పట్టించుకోకుండా విరజ అమ్మవారి విగ్రహం ముందు నిలబడి చేతులు జోడించింది. ఆమె తమాషా చేస్తోందనుకున్న నీలిమ, ఆమె నిజంగానే పూజారిణి చెప్పిన వాక్యాలని వల్లె వేస్తుంటే ఆదుర్దాగా ఆమెని వారించింది.

''విరజా! నువ్వు దేవుడిని పరీక్షిస్తున్నావ్! అమ్మవారి మహత్యం నీకు తెలియదు. నిజంగానే వచ్చే ఏడాదికల్లా నువ్వు చేతిలో బిడ్డతో ఇక్కడకి వచ్చి మొక్కు తీర్చుకుంటావ్!''

విరజ ఆమె మాటలని పట్టించుకోకుండా అమ్మవారికి మొక్కి పూజారిణికి దక్షిణ ఇచ్చి వెనుదిరిగింది.

నీలిమ విరజని హెచ్చరిస్తూ ఇందాకటి మాటలని రిపీట్ చేసింది.

''నువ్వు అమ్మవారికి మొక్కినంత మాత్రాన పిల్లలు పుట్టరని ఋజువు చెయ్యడానికే నేనూ మొక్కుకున్నాను'' అంది చిద్విలాసంగా నవ్వుతూ.

''నీకు పెళ్ళయిందిగా? పిల్లలు పుట్టడం ఎంతసేపు?''

''పెళ్ళయితే పిల్లలు పుడతారా? నిజమా?'' వెక్కిరింతగా అడిగింది.

''అమ్మవారికి మొక్కుకున్నావ్‌గా? పుడతారేమో?'' నవ్వింది స్నేహితురాలిని చూస్తూ.

''శోభనం కాకుండానే?''

''అమ్మవారిని పరీక్షించాలని పనిగట్టుకుని మరీ మొక్కుకున్నావ్! ఆవిడ నీ మొరని ఆలకిస్తే ఎంతసేపు? శోభనమూ అవుతుంది. పిల్లలూ పుడతారు''

ఒక్కక్షణం గుండె కొట్టుకోడం ఆగినట్టయినా మొండిగా అంది.

''అదీ చూద్దాం. నేను ఒప్పుకోకుండా నాకు శోభనమెలా అవుతుందో?''


ఇద్దరూ గుడి బయటికి వచ్చారు.

★ ★ ★

ఎమ్.ఎస్.సి చదువుతున్న విరజ చదువు పూర్తయి ఉద్యోగంలో చేరాక పెళ్ళి చేసుకోవాలనుకుంది.

కానీ యూనివర్సిటీలో చేరిన ఆరు నెలలకే ఆమెని మంచి సంబంధం వెతుక్కుంటూ వచ్చింది. విరజ తండ్రికి స్నేహితుడైన రఘురామ్ గారు తనంతట తానుగా ఆమెని కోడలిగా చేసుకుంటానని ముందుకొచ్చినప్పుడు ఆ కుటుంబ సభ్యులు ఎగిరి గంతేసారు. అందం ఆస్తి మంచి ఉద్యోగం వున్న మాధవ్‌కి విరజని చేసుకుంటానని రఘురామ్‌గారు కోరుకోడం ఆమె

హోతా పద్మినీదేవి



అదృష్టం అన్నారు.

కాని విరజ చదువు పూర్తికానిదే పెళ్ళి చేసుకోనని భీష్మించింది.

పెళ్ళయ్యాక చదువుకో అన్నారు తల్లీ తండ్రీ.

''కాళ్ళ దగ్గరకి వచ్చిన సంబంధం కాశీకి వెళ్ళినా దొరకదని'' నాయనమ్మ నస.

''ఒక్కసారి మాధవ్‌ని చూడు. నీకు అంతగా నచ్చకపోతే చేసుకోవద్దులే'' అన్నాడు తండ్రి.

ఏదో వంకతో మాధవ్‌ని తిరస్కరిద్దామనుకున్న విరజ పెళ్ళిచూపులలో అతన్ని చూసి మనసు పారేసుకుంది.

మాధవ్‌కీ విరజ నచ్చడంతో వాళ్ళ పెళ్ళయింది. పెళ్ళయిన మరునాడు తమకి శోభన ముహూర్తం నిర్ణయించారని తెలిసి విరజ గుండెల్లో రాయిపడింది. ఈ గండం నుంచి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచిస్తున్న ఆమెకి మాధవ్‌తో ఆ విషయాన్ని డైరెక్టుగా చెప్పడమే మంచిదనిపించింది.

పెళ్ళి ఇంట్లో ఎవరి హడావుడిలో వాళ్ళుండగా మాధవ్ దగ్గరికి వచ్చింది విరజ.

''మీతో కొంచెం మాట్లాడాలి''

వధువు అలంకరణతో ద్విగుణీకృతమైన అందంతో ముగ్ధ మనోహరమైన ఆమె రూపం ముద్దొచ్చేలా వుంటే మాధవ్ మనసులో తియ్యని అలజడి కలిగింది.

''చెప్పు'' అన్నాడు చిరునవ్వుతో.

''నాకు ఇప్పుడే సంసార జీవితంలో ప్రవేశించడం ఇష్టంలేదు. నా చదువు పూర్తయ్యే వరకు మనం స్నేహితుల్లా వుండాలి''



చెరిపేసుకుని, జీవితాన్ని వంటగదికి, పడకింటికి అంకితం చేసిన ఎంతోమంది ఆడవాళ్ళు నాకు తెలుసు. నాకు ఏ గుర్తింపూ లేని మామూలు ఆడపిల్లలా

కంగా అతన్ని చూస్తూ.

చాలా రోజులుగా మాధవ్ మనసులో మెదులుతున్న ఆలోచన ఆ క్షణాన నిర్ణయంగా మారింది.

సత్యనారాయణ వ్రతం పూర్తికాగానే సూట్‌కేసు సర్దుకుంటున్న కొడుకు దగ్గరికి వచ్చింది కాత్యాయని.

''అదేమిట్రా, ఎక్కడికి ప్రయాణం?'' ఆదుర్దాగా అడిగింది.

''నేను ఢిల్లీ వెళ్ళాలమ్మా?''

''నువ్వు ఒక్కడివేనా? మరి విరజో? కావాలంటే ఇద్దరూ కలిసి హనీమూన్‌కి వెళ్ళండి''

''నేను ఢిల్లీ వెళ్తానంటున్నది ఐ.ఎ.ఎస్. కోచింగ్ కోసం''

ఆవిడ కంగారుపడి భర్త దగ్గరికి వెళ్ళి విషయాన్ని చెప్పింది.

రఘురామ్‌గారు కొడుకు దగ్గరకి వచ్చారు.

''నువ్వు ఇష్టపడ్డాకే ఈ పెళ్ళి చేసాను మాధవ్'' ఆవేదనగా అన్నారు.

''విరజపై ఇష్టం లేక కాదు నాన్నా! ఐ.ఎ.ఎస్. పాసవ్వాలనేది నా చిరకాల వాంఛ. ఇంజనీరింగ్ పూర్తికాగానే సరదాగా వెళ్ళిన ఇంటర్వ్యూలో సెలక్టయ్యాను. ఉద్యోగం వచ్చింది. అప్పుడే పెళ్ళి చేసుకోనని గొడవపెట్టినా వినకుండా నన్ను బలవంతంగా పెళ్ళిచూపులకి లాక్కెళ్ళారు. విరజ, తొలిచూపుతోనే నచ్చడంతో పెళ్ళికి ఒప్పుకున్నాను. అంతేకాని ఇప్పుడే సంసారం చెయ్యాలని లేదు నాకు. నేను విరజతో ఇదంతా మాట్లాడాను. ఆమె ఇష్టపడ్డాకే ఢిల్లీ వెళ్తున్నాను. ఈలోగా తను కూడా చదువుకుంటుంది..''

అతని నిర్ణయాన్ని వ్యతిరేకించలేకపోయారాయన.

## గ్లామరస్ నమిత

**ఉత్తరాది అమ్మాయి అయినా ముందుగా తెలుగు చిత్రాల ద్వారా హీరోయిన్ అయిన నమితకి ఇక్కడ మొదట్లో మంచి ఆదరణే లభించింది. కానీ క్రమంగా ఆమెకు అవకాశాలు తగ్గడంతో తమిళనాట ప్రయత్నించిందామె. ఇందులో సక్సెస్ అయిన నమిత ఇప్పుడక్కడ బిజీ స్టార్ అయింది. మంచి ఆఫర్ రావాలే గానీ తెలుగులో నటించడానికి నేనెప్పుడూ రెడీనే అంటున్న నమిత గ్లామరస్ స్టార్‌గా తనదైన ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం రాజశేఖర్‌కి జంటగా ఓ తెలుగు చిత్రంలో నటిస్తోంది.**

'స్నేహితుల్లా' అనే పదాన్ని నొక్కి పలుకుతూ అంది.

మాధవ్‌కి ఆమె చెప్పింది అర్థమయింది.

''నేనేం చెయ్యాలి?''

''ఈ రాత్రి జరగబోయే మన ఫస్ట్ నైట్‌ని నా చదువు పూర్తయ్యే వరకు వాయిదా వెయ్యండి. నేనెంత చెప్పినా మా వాళ్ళు ఒప్పుకోవడం లేదు. కాపురం చేస్తూ చదువుకోకూడదా అంటున్నారు. సంసారంలో పడ్డాక చదువెలా సాగుతుంది? పెళ్ళయ్యాక చదువునే కాదు, తమలోని కళలన్నింటినీ మిగిలిపోవాలని లేదు. నేను చదువు పూర్తి చెయ్యాలి. ఆర్థికంగా, నిలదొక్కుకోవాలి. దయవుంచి నన్ను చదువుకోనివ్వండి'' నిదానంగా అయినా స్పష్టంగా చెప్పింది విరజ. చివరిమాటలంటున్నప్పుడు ఆమె స్వరం స్వల్పంగా కంపించింది.

''ఏదో కారణం చెప్పి మన శోభనాన్ని వాయిదా వేస్తాను. సరేనా? నువ్వు నిశ్చింతగా వుండు'' హామీ ఇచ్చాడు. విరజ కళ్ళలో ఆనందం.

''థాంక్ యూ!'' అంది కృతజ్ఞతా పూర్వ

మాధవ్ ఢిల్లీ వెళ్ళాడు. విరజ వైజాగ్‌కి తిరిగొచ్చింది.

''ఏం చదువులో? ఏం పాడో? ఇంకా చదివి ఎవరిని ఉద్ధరించాలిట? ఈ తిక్కలాడికి సరిజోడుగా మరో తిక్కశంకరయ్య దొరికాడు. పెళ్ళయింది. ఆ ముచ్చట తీర్చుకుంటే పోలా? మునిమనుమడిని చూడకుండానే పోతానేమో!'' అని సణుగుతున్న నాయనమ్మని పట్టించుకోలేదు విరజ.

తనని అర్థం చేసుకున్న భర్త లభించాడనే ఆనం

దంతో ఆమె మనసు నిండిపోయింది.

మాధవ్ వారానికోసారి విరజకి ఫోన్ చేసేవాడు. వాళ్ళ సంభాషణలో ఎక్కువభాగం చదువు గురించే దొర్లేది.

★ ★ ★

విరజ చెల్లెలు వీణ పెళ్ళి నిశ్చయమయింది. పదిహేను రోజులలోగా పెళ్ళిచేసి అమెరికా పంపాలని వరుని తరఫువాళ్ళు అడిగారు.

పెళ్ళి ముహూర్తం పెట్టిన సిద్ధాంతిగారు చిన్న మెలిక పెట్టారు.

''పెద్దమ్మాయికి శోభనం అవకుండా చిన్నమ్మాయికి పెళ్ళి చెయ్యకూడదమ్మా. శాస్త్రాలు అలా చెబుతున్నాయి''

ఆయన చెప్పినది విన్న విరజ తల్లిదండ్రుల గుండెల్లో రాయిపడింది. విరజ, అందుకు అంగీకరిస్తుందా అని వాళ్ళ సందేహం.

యూనివర్సిటీ నుంచి ఇంటికి వచ్చిన విరజతో ఆమె తల్లి అనునయంగా ఈ విషయాన్ని చెప్పింది.

''అలా చెప్పమని సిద్ధాంతిగారితో నువ్వు చెప్పావా నాన్నమ్మా?'' కోపంగా అడిగింది అక్కడే వున్న నాయనమ్మని. ''నీకు ముందునుంచీ నేను చదువుకోవడం ఇష్టం లేదు. మొగుడికీ పిల్లలకీ, అడ్డమైన చాకిరీ చేస్తూ, ఇరవయ్యేళ్ళకే ముప్ఫయి ఏళ్ళ దానిలా తయారైతే నీకు ఇష్టం కదూ?'' విరుచుకు పడింది.

''కావాలంటే పెళ్ళి వారిని మరో ఆరు నెలలు ఆగమను. అంతేగాని నా ఇష్టంతో నిమిత్తం లేకుండా మీరు శోభనానికి నన్ను బలవంతపెట్టద్దు.''

''వాళ్ళు పదిహేనురోజులలోగా పెళ్ళి చేసి వీణని అమెరికా పంపెయ్యమంటున్నారు. అసలు ఆ అబ్బాయి సెలవు పెట్టుకుని అమెరికా నుంచి వచ్చిందే పెళ్ళికోసం. మనం కాదంటే వాళ్ళు మరో సంబంధం చూసుకుంటారు.''

విరజ ఇరకాటంలో పడిపోయింది. తన కారణంగా చెల్లెలికి, నిశ్చయమయిన మంచి సంబంధాన్ని చెడగొట్టడం, అన్యాయమనిపించింది.

'నా ఇష్టం లేకుండా నన్ను అర్ధం చేసుకున్న మాధవ్ నాకు సహకరిస్తుండగా శోభనం ఎలా జరుగుతుందో చూస్తాను' అనుకుంది మనసులో.

★ ★ ★

నీలిమ విరజ జడలో పూలు సర్దుతూ అంది చిలిపిగా.

''అమ్మవారి మహత్యాన్ని నువ్వు అంగీకరిస్తున్నావా లేదా? చదువు పూర్తయ్యే వరకు ఫస్ట్‌నైట్ వద్దన్న నువ్వు ఇవాళ ఒప్పుకోవడమే ఆవిడ మహిమకి తార్కాణం.

''ఇల్లలకగానే పండుగ కాదు. శోభనం గదిలోకి వెళ్ళినంత మాత్రాన శోభనం కాదు'' అంది విరజ. ఆమె మాటలలో అచంచలమైన ఆత్మనిగ్రహం ధ్వనించింది.

''గదిలోకి వెళ్ళేవరకే అమ్మాయిగారి బడాయి అంతా'' నవ్వింది నీలిమ.

''నేనంత నిగ్రహం లేనిదానిలా కనిపిస్తున్నానా?'' ఛర్రుమంది.

''నిగ్రహం నీకు వుంది. మాధవ్‌కి వుందా అని?''

''నాకిచ్చిన మాటకి కట్టుబడిన మాధవ్ ఎప్పటికీ మాట తప్పడు.''

''అదీ చూద్దాం. నువ్వొక విషయాన్ని మరచిపోతున్నావ్. అమ్మవారు మహిమ గల తల్లి. నువ్వు మొక్కుకున్నాక నీ కోరిక తీర్చకుండా వుండదు''

''తీరుస్తుంది. కాని ఇప్పుడు కాదు. మేమిద్దరం మా లక్ష్యాలని చేరుకున్నాక'' పైకి బింకంగా మాట్లాడుతున్నా విరజ గుండెలలో గుబులుగానే వుంది.

'అనిస్రమ్మ భక్తుల కోరిక తీర్చే దేవత అని చాలామంది విషయంలో స్పష్టమయింది. అమ్మవారిని పరీక్షించాలని, ఆకతాయితనంగా తను మొక్కింది. దాని పర్యవసానమే ఈరోజు తనకి శోభనం జరగబోతోందా? ప్చ్! తన మనసు చాలా గట్టిది అది ఎట్టి పరిస్థితులలోనూ చలించదు' నిశ్చయంగా అనుకుంది.

★ ★ ★

మాధవ్ చేతి వేళ్ళకి తన చేతివేళ్ళు తగలకుండా జాగ్రత్తపడుతూ పాలగ్లాసుని అందించింది విరజ.

యాలకులు కుంకుమ పువ్వు కలిపిన ఆ పాలని సగం తను తాగి, గ్లాసుని ఆమె పెదవులకి అందించబోయాడతను.

ఆమె, సున్నితంగా తిరస్కరిస్తూ అంది. ''మన చదువులు పూర్తయ్యేవరకు నేను మీ ఎంగిలి తాగను. లోకం దృష్టిలో మన ఫస్ట్ నైట్ జరిగిపోయినట్టే. కానీ, నిజంగా జరగకూడదు.''

మాధవ్ తదేకంగా ఆమెని కొన్ని క్షణాలు చూసాడు. పెళ్ళయిన ఆరు నెలల తరువాత, విరజని అంత దగ్గరగా చూస్తుంటే..అతని మనసు వశం తప్పుతోంది.

''నిజమే..జరగకూడదు. కాని చిన్న ముద్దు మాత్రం..అదీ నీ పర్మిషన్‌తోనే..''

''నో! చదువు పూర్తయ్యేవరకు పిచ్చివేషాలు వెయ్యద్దు.'' మరింత దూరంగా జరుగుతూ అంది.

''ప్లీజ్!''

కరిగిపోయింది విరజ. ''ఒ.కె. కాని అంతకు మించి హద్దులు దాటకూడదు.''

మాధవ్ ఆమె ముఖాన్ని చేతులలోకి తీసుకున్నాడు.

ఏదో మైకం..వివశత్వంతో ఆమె కళ్ళు అరమూతలు పడ్డాయి. రక్తంలో అమృతం ప్రవహిస్తున్న అనుభూతి. శరీరం దూదిపింజలా తేలికై మేఘాల మధ్య తేలిపోతున్నట్టుంది. కొత్తదనం, తియ్యని అనుభవం. తన అస్తిత్వాన్ని మరచిపోయిన క్షణాలవి.

అలా ఎంతసేపు వుండిపోయిందో తెలియదు. ఆ మైకం నుంచి తేరుకునేసరికి జరిగినదేమిటో అర్థమయి ఏడుపొచ్చింది.

''అంతా అయిపోయింది. సర్వనాశనమయిపోయింది. నా చదువు..నా కలలు అన్నీ నాశనమయ్యాయి'' అంది ఉక్రోషం, దుఃఖం కలగలిపిన స్వరంతో.

''అంతా అయిపోయింది. సర్వనాశనమయిపోయింది. ఐ.ఎ.ఎస్. ఆఫీసరు కావాలన్న నా కల నాశనమయిపోయింది. ఇంక మనకి పుట్టే పిల్లలకి పాల డబ్బాలు కొంటూ నువ్వు వంట వండుతుంటే, వాళ్ళని ఎత్తుకుని ఆడిస్తూ..'' విరజని అనుకరిస్తూ అదే స్వరంతో అన్నాడు మాధవ్.

''నా చదువయ్యేవరకు ఇలాంటిదేమీ వద్దన్నది ఇందుకే. చేసిందంతా చేసి, ఏమీ ఎరుగనట్టు ఎంత అమాయకంగా, మాట్లాడుతున్నారు? ఇంక నన్ను ఢిల్లీలో మీతో కాపురం పెట్టించే దాకా నిద్రపోదు మా బామ్మ. అసలు ఇదంతా ఆ పాడుం శాస్త్రి చేసాడు'' కసిగా అంది.

''ఢిల్లీలో కాపురమా? నిన్ను నేను నాతో తీసుకెళ్ళడం లేదే?'' నవ్వేడు మాధవ్.

''ఇదివరకటి సంగతి వేరు. ఇప్పుడు మీరు నన్ను వదిలి వుండగలరా?''

''నిక్షేపంలా..ఆచారం ప్రకారం మూడు రోజులు కలిసి వుంటాం. తర్వాత నేను ఢిల్లీ వెళ్తాను. నువ్వు ఇక్కడ వుండి, చదువుకుంటావు''

''మరి..మరి..''ఎలా అడగాలో అర్థంగాక మాటల కోసం తడుముకుంది.

''నువ్వు అడగాలనుకుంటున్నది నాకర్థమయింది. మూడు రాత్రులు నీతో గడిపిన తరువాత తొమ్మిది నెలలపాటు నిగ్రహంగా వుండగలనా అని నీ సందేహం. వుండగలను. శృంగారం జీవితంలో ఒక భాగం మాత్రమే. అదే జీవితం కాదు. మనం అనుకున్న లక్ష్యాలను సాధించాక ఇంక ప్రతీ రాత్రీ వసంత రాత్రే!'' చెబుతున్నవాడల్లా ఆగి కొంటెగా నవ్వి, అడిగాడు.

''నా సంగతేమో కాని, నువ్వే నన్ను వదిలి వుండలేవేమో?''

★ ★ ★

రెండేళ్ళ తర్వాత...

మాధవ్ ఐ.ఎ.ఎస్‌కి సెలక్టయ్యాడు.

విరజ ఎమ్.ఎస్.సి డిస్టింక్షన్‌లో ప్యాసయింది.

మరో ఏడాది తరువాత వాళ్ళు ముగ్గురయ్యారు. విరజ తనకి పుట్టిన బాబుతో భర్తతో అనిస్రమ్మ గుడికి వెళ్ళి మొక్కుతీర్చిందని వేరే చెప్పాలా? ☆